

నేరడిగొండ : పార్టీలో చేరిన యువకులకు కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్

# బీఆర్ఎస్‌లో చేరికల జోష్

- జోరుగా కొనసాగుతున్న వలసలు
- కాంగ్రెస్, బీజేపీలను వీడి గులాబీ కండువాలు కప్పుకొంటున్న నాయకులు, కార్యకర్తలు

బోథ్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు కొనసాగుతున్నాయి. ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీపీ సమక్షంలో భారీగా చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి పార్టీలో చేరుతున్నట్లు వారు పేర్కొంటున్నారు.

## అభివృద్ధి పనులకు ఆకర్షితులై..

నేరడిగొండ, నవంబర్ 15 : మండలంలోని పలువురు బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు బుధవారం నేరడిగొండలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి గొడం నగేశ్, బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో వాంకిడి ఎంపీటీసీ జాదవ్ సుజాత, నారాయణపూర్ సర్పంచ్ జాదవ్ పరశురాం, ధార్మికనగర్ గ్రామస్తులు, బీజేపీ యువకులు, కాంగ్రెస్ మండల కన్వీనర్ ఎరడ్ల చంద్రశేఖర్, నేరడిగొండకు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు షేక్ బాబా, కిరణ్, సల్లం రవి ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ అల్లూరి శివారెడ్డి, ఎంపీపీ రాథోడ్ సజన్, వీడీసీ చైర్మన్ ఎలేటి రవీందర్‌రెడ్డి, ఎంపీటీసీ అంబేకరి పండరి, సర్పంచ్ పెంట వెంకటరమణ, విశాల్‌కుమార్, ఉపసర్పంచ్ దేవేందర్‌రెడ్డి, నాయకులు రాథోడ్ రాజశేఖర్, ఆడెపు రమేశ్, పాండు, సురేందర్, నారాయణ, రమేశ్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌తోనే గ్రామాలాభివృద్ధి

సొనాల, నవంబర్ 15 : బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే ఇంటింటికీ సంక్షేమ పథ కాలు అందడంతో పాటు గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ఎంపీపీ తుల శ్రీనివాస్ అన్నారు. సొనాల మండలంలోని సంపత్‌నాయక్‌తండా కాంగ్రెస్ నాయకులు, యువజన సంఘ సభ్యులు 40 మందితో కలిసి మంగళవారం రాత్రి గ్రామ సర్పంచ్ సకారం నివాసంలో ఎంపీపీ తుల శ్రీనివాస్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సైనికుడిలా పని చేసి సీఎం కేసీ ఆర్‌ను, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ మధురా, లంబానా సమాజ్ నాయకులు ఇందల్ సింగ్, గోపాల్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు అమృత్‌రావ్, అభిలాష్, హరీశ్, సుధీర్ రెడ్డి, సుగుణాకర్, శ్రీనివాస్, రోహిదాస్, గంగా సింగ్, మాధవ్, ప్రతాప్, గోపాల్, భోజరాజు, నరేందర్, శరత్, ప్రశాంత్, కృష్ణ పాల్గొన్నారు.

### అభివృద్ధికి పట్టం కట్టాలి

తాంసి, నవంబర్ 15 : నియోజకవర్గంలో బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు ఓటు వేయాలని పార్టీ మాజీ మండల కన్వీనర్, సర్పంచ్ స్వప్నా రత్న ప్రకాశ్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకుడు ధన్‌రాజ్, ఆర్ఎస్ఎస్ గోవర్ధన్ రెడ్డి, కల్యాణ్, ముత్తన్న, విలాస్, ప్రసాద్, రాజశేఖర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, లింగన్న, సాయి, పరంగత్ రెడ్డి, రాహుల్ రెడ్డి, రజినీకాంత్ రెడ్డి, శ్రీకాంత్, రవికాంత్, అర్జున్, ఆశన్న, సృజన్ రెడ్డి, రాము యాదవ్, అక్షయ్ రెడ్డి పాల్గొన్నారు.

## ఓటర్లకు ఇబ్బందులు కలిగించొద్దు

తాంసి, నవంబర్ 15 : పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల వసతులు కల్పించాలని రాష్ట్ర ఎన్నికల పరిశీలన అధికారి జీబీ పాటిల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంతోపాటు పొన్నారి, అంబుగామ, లింబుగూడ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట తహసీల్దార్ లక్ష్మి, ఎంపీడీవో భూమయ్య, ఏవో రవీందర్, సర్పంచ్‌లు స్వప్న రత్న ప్రకాశ్, తూర్పుబాయి యశ్వంత్, జూనియర్ అసిస్టెంట్ రాఘువేంద్ర, అధికారులు ఉన్నారు.



అధికారులకు సూచనలు ఇస్తున్న రాష్ట్ర ఎన్నికల పరిశీలన అధికారి జీబీ పాటిల్

## సీఎం కేసీఆర్‌తోనే సమగ్రాభివృద్ధి

- మాజీ ఏపీపీఎస్ పైడిపెల్లి రవీందర్, జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్

ఇచ్చోడ, నవంబర్ 15 : సీఎం కేసీఆర్ నేతృత్వంలోనే సమగ్రాభివృద్ధి సాధ్యమని మాజీ ఏపీపీఎస్ పైడిపెల్లి రవీందర్, జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ అన్నారు. బుధవారం సిరికొండ మండలంలోని కొండపూర్ గ్రామంలో ఇటీవల కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి వచ్చిన భరత్ చౌహాన్ తన కాంగ్రెస్ కేడర్‌కు చెందిన 500 మందిని బీఆర్ఎస్‌లోకి చేర్చారు. వారికి మాజీ ఏపీపీఎస్ పైడిపెల్లి రవీందర్, జడ్పీచైర్మన్ రాథోడ్ జనార్దన్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనులకు, గిరిజనేతరులకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో అభివృద్ధి చేసిందని అన్నారు. ఎమ్మెల్యే రేఖానాయక్ సక్రమంగా పని చేయకపోవడంతోనే పార్టీ టికెట్ ఇవ్వలేదన్నారు. ఖానాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఖాళీ అయిందని భరత్ చౌహాన్ అన్నారు. ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పుర్కా బాపురావ్, పుష్పలత, తిరుపతి, పెందూర్ ప్రభాకర్, గోపాల్ రావ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సునీల్, సర్పంచ్‌లు లచ్చు, నర్మదా, బీఆర్ఎస్ నాయకులు పిట్ల విజయ్, లచ్చు, బిక్కు, ఉత్తమ్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.



ఇచ్చోడ: నాయకులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న జడ్పీచైర్మన్ రాథోడ్ జనార్దన్

## కాంగ్రెస్ అంటేనే మోసం దగా..

- అధికారం కోసం మోసపూరిత హామీలు
- బీఆర్ఎస్‌లో పెద్దసంఖ్యలో చేరికలు
- ఎమ్మెల్యే అభ్యర్థులు జాదవ్ అనిల్, జోగు రామన్న

తాంసి, నవంబర్ 15 : రేవంత్ రెడ్డి టికెట్లు అమ్ముకునే దొంగ, అమ్ముడు పోయే పార్టీ కాంగ్రెస్‌కు పాలించే హక్కు లేదని బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని డాక్టర్ వన్నెల అశోక్ స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వన్నెల అశోక్‌తో పాటు అతని అనుచరులు ఆయా మండలాలకు చెందిన మాజీ ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు యువ నాయకులు వెయ్యి మందిపైగా బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే అభ్యర్థులు జాదవ్ అనిల్, జోగు రామన్న గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ మాట్లాడుతూ 20 మంది ముఖ్యమంత్రులు ఉన్న పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి తనను గెలిపిస్తుందని అన్నారు. డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ధర్మంగా పని చేసేవారికి అన్యాయం జరుగుతుందని అన్నారు. ఆదిలాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అలీబాబా అరడజను దొంగల ముఠా అని అన్నారు. కాంగ్రెస్, బీజేపీలు తోడు దొంగలని వారిని నమ్మి ఓటు వేస్తే రాష్ట్రాన్ని అమ్మేస్తారని విమర్శించారు. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.




తాంసి: ఎమ్మెల్యే అభ్యర్థుల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన డాక్టర్ వన్నెల అశోక్

### కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన ముఖ్య నాయకులు

కాంగ్రెస్‌ను నమ్మిన కార్యకర్తలను నట్టేల ముంచిన పార్టీ కాంగ్రెస్ అని డాక్టర్ వన్నెల అశోక్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పార్టీ, ప్రజల కోసం కాకుండా డబ్బులు, కమీషన్ల కోసం మాత్రమే పని చేస్తాడని అన్నారు. అదేవిధంగా భీంపూర్ మండలంలోని గ్రామాలకు చెందిన పలువురు ఆదివాసీ సర్పంచ్‌లు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. భీంపూర్ మండలంలోని కరన్‌వాడి సర్పంచ్ వినోద్, కైదిగూడ సర్పంచ్ గోవిందరావ్, తుడుందెబ్బ మండలాధ్యక్షుడు ఆత్రం భరత్, మాజీఎంపీపీ, ఎంపీటీసీ వన్నెల నరేశ్, బద్ధం వినోద్ రెడ్డి, సిరిగిరి లక్ష్మిపతి, రాజాబ్ అలీ, ఉత్తమ్‌వాడ్గొరే, వామన్ రెడ్డి, గూడ అనిల్, బాబు ఖాన్, రామన్న, సిరికొండ లక్ష్మణ్, శ్యాంసుందర్, నారాయణ, శ్రీనివాస్, జైతు పటేల్ ముఖ్యనాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ నగేశ్, సర్పంచ్‌లు స్వప్నారత్నప్రకాశ్, సదానందం, వెంకన్న, తూర్పుబాయి యశ్వంత్, అండె అశోక్, జ్యోతి నర్సింగ్, కుంట సరిత–కేశవ్ రెడ్డి, మునేశ్వర్ భరత్, ఎంపీటీసీ అశోక్, బీఆర్ఎస్ నాయకులు ఏల్చల దత్తాత్రేయ, రజినీకాంత్ రెడ్డి, రవికాంత్, గోవర్ధన్ రెడ్డి, కీర్తి అరుణ్‌కుమార్, కాంత్‌రెడ్డి, నారాయణ, మహేందర్, సిరిగిరి దేవేందర్, వెంకట రమణ, రాంచందర్ రెడ్డి, మల్లయ్య, చంద్రయ్య, ముచ్చ రఘు, తదితరులు పాల్గొన్నారు.